పశువైద్యం.. దైన్యం



శిథిలావస్థకు చేరిన పశువైద్యశాల భవనం

- శిథిలావస్థకు చేరిన భవనాలు
- సిబ్బంది లేక ఇబ్బందులు

చిన్నంబావి: రైతులకు పాడి, పంట రెండు కళ్లలాంటివి. వ్యవసాయంలో చేదోడు వాదోడుగా ఉండే పశువులను కంటికి రెప్పలా కాపాడుకుంటారు. రైతులు ప్రాణం కన్న ఎక్కువగా ఆశలు పెట్టుకుని కన్న కొడుకులా సాదుకునే పాడి పశువులకు రోగం వస్తే చికిత్స చేసే దిక్కు లేదు. రూ.వేలతో కొనుగోలు చేసిన పశువులకు సరైన వైద్యం అందక మృత్యువాత పడుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలి పశువులు మృతి చెందుతున్న పట్టించుకునే పరిస్థితి లేదు. మండలంలోని వివిధ గ్రామాల్లో పశువైద్యం, పశువుల పరిస్థితి, అధ్వానంగా మారుతోంది. ఏటా వర్షాల సమయంలో పశువులు, గొర్రెలు, మేకలు, ఇతర జంతువులు వ్యాధుల బారిన పడుతున్నాయి. పశువులకు జబ్బులు చేసినప్పుడు తగినంత సిబ్బంది లేక సకాలంలో వైద్యం అందడం లేదు.

భవనాలు శిథిలావస్థం

మండలంలో ఉన్న రెండు పశువైద్యశాల భవనాలు పూర్తిగా శిథిలమయ్యాయి. ఎప్పుడు కూలిపోతాయో తెలియదు. మండలలోని పెద్దదగడ, వెలగొండ గ్రామాల్లో పశువైద్యకేంద్రాలు పూర్తిగా శిథిలావస్థకు చేరుకున్నాయి. పెద్దదగడ గ్రామంలోని పశువైద్యశాల భవనం మరి దారుణంగా ఉంది. పై పెచ్చులు ఎప్పుడు కూలి మీద పడిపోతాయోనని సిబ్బంది భయాందోళనకు గురవుతున్నారు. మండలంలోని 17 గ్రామ పంచాయతీల్లో కేవలం ఒక్క కొప్పునూరు గ్రామంలో కొంతమేర భవనం మంచిగా ఉండటంతో అక్కడి రైతులకు కొంత ఉపశమనంగా ఉంది. ఇక మిగతా గ్రామాల్లో అయితే రోడ్డు మీదే వైద్యం అందిచాల్సిన పరిస్థితి.

సిబ్బది లేక ఇబ్బంది..

మండలంలో మొత్తం 17 గ్రామ పంచాయతీలు ఉండగా కేవలం పెద్దదగడ, వెలగొండ, కొప్పునూరు గ్రామాల్లో మాత్రమే పశువైద్యశాలకు సిబ్బంది అందుబాటులో ఉంటారు. మిగతా గ్రామాల ప్రజలు ఆయా పశువైద్య శాలలకు చేరుకోవాలంటే చాలా ఇబ్బందులు పడుతున్నారు. మండలంలో కేవలం వెలగొండ గ్రామంలోని పశువైద్యశాలకు మాత్రమే పూర్తిస్థాయిలో డాక్టర్ అందుబాటులో ఉండటంతో మండలంలోని పాడి రైతుల గోస అంత ఇంత కాదు. కేవలం మండలం మొత్తం మీద ఒక డాక్టర్ ఒక సబార్డినేట్, ఇద్దరు సిబ్బందితో పాటు గోపాలమిత్రలతో వైద్యం అందిస్తున్నారు. పూర్తిస్థాయి సిబ్బందిని నియమించి రైతులను ఆదుకోవాలని పలు గ్రామాల రైతులు కోరుతున్నారు.

సిబ్బంది లేక ఇబ్బంది

కొప్పునూరు గ్రామంలో పేరుకు మాత్రమే పశువైద్యశాల ఉందది దాంట్లో సరైన సిబ్బంది లేక ఇబ్బందులు పడుతున్నారు. కేవలం ఒక్క సిబ్బందితో మాత్రమే వైద్యం అందిస్తున్నారు. గ్రామంలోని రైతులు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.

–కత్తి జానీ, కొప్పునూరు గ్రామం

కొత్త భవనం నిర్మించాలి



చాలాఏళ్ల క్రితం నిర్మించిన పశువైద్యశాల భవనం శిథిలావస్థకు చేరి ఎప్పుడు కూలుతుందో తెలియని పరిస్థితి. భవనం లోపలికి వెళ్లాలంటే భయపడాల్సిన పరిస్థితి. ఆ భవనంలో పని చేయాలంటే సిబ్బంది సైతం ఇబ్బందులు పడుతున్నారు. కొత్త భవనం నిర్మిస్తే బాగుంటుంది

–శేఖర్‌గౌడ్, పెద్దదగడ గ్రామం

క్లుప్తంగా

కలెక్టరేట్ ముట్టడికి అధికసంఖ్యలో పాల్గొనాలి

పాన్‌గల్: అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని కలెక్టరేట్ ధర్నా విజయవంతం చేయాలని యూనియన్ శుక్రవారం ఓ ప్రకటనలో మండల నాయకులు కోరారు. ఈ సందర్భంగా టీచర్స్, హెల్పర్స్ ఆధ్వర్యంలో ఈ నెల 18వ తేదీన కలెక్టరేట్ ఎదుట నిర్వహించే ధర్నాను జయప్రదం చేయాలని శారద, అనురాధ, మాధవి కోరారు. ప్రీ ప్రైమరీ, పీఎం శ్రీ విద్యను అంగన్‌వాడీల్లోనే నిర్వహించాలని, ఖాళీగా ఉన్న అంగన్‌వాడీ టీచర్లు, హెల్పర్ల పోస్టులను తక్షణమే భర్తీ చేయాలన్నారు. ఐసీడీఎస్‌కు సంబంధం లేని బీఎల్‌ఓ తదితర అదనపు పనులు రద్దు చేయాలన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలనే డిమాండ్లతో ధర్నాను నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

సతీష్‌యాదవ్ డాక్టరేట్



వనపర్తి విద్యావిభాగం: గ్లోబల్ అక్రిడేషన్ కౌన్సిల్, పాండిచేరి యూనివర్సిటీ ఆధ్వర్యంలో యునైటెడ్ నేషన్.. నేషనల్ పీస్ యూనివర్సిటీ వారు అఖిలపక్ష ఐక్యవేదిక జిల్లా అధ్యక్షుడు సతీష్ డాక్టరేట్ పొందాడు. 25 ఏళ్లుగా ప్రజా సమస్యలపై నిరంతరంగా పోరాడుతూ, సామాజిక సేవలో పేరు తెచ్చుకున్న తనకు డాక్టరేట్ రావడం సంతోషంగా ఉందని సతీష్ యాదవ్ పేర్కొన్నారు. శనివారం పాండిచ్చేరిలో యూనిటెడ్ నేషన్ యూపీయూజే యూనివర్సిటీ ప్రతినిధులు డాక్టరేట్‌ను ప్రధానం చేసినట్లు తెలిపారు.

ఏఐయూకేఎస్ మహాసభ జయప్రదం చేయాలి



అమరచింత: ఏఐయూకేఎస్ రాష్ట్ర మహాసభలు ఈనెల 25, 26న మహబూబ్‌నగర్‌లో నిర్వహిస్తున్నామని జిల్లా అధ్యక్షుడు రాజన్న తెలిపారు. సభకు సంబంధించిన వాల్‌పోస్టర్లను శనివారం మండలకేంద్రంలో రైతులతో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రైతులకు ఎమ్మార్పీ ప్రకారం ధరలు చెల్లించాలని డిమాండ్ చేస్తున్న వాటిని పట్టించుకోలేక పోవడం వింతగా ఉందన్నారు. రైతు ప్రయోజనాలను దెబ్బతీయడంతో పాటు వ్యవసాయ రంగాన్ని నిర్వీర్యం చేయడానికే కేంద్రం యోచిస్తున్నదన్నారు. రైతాంగ సమస్యల పరిష్కారం కోసం రైతులు సమిష్టిగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. స్వామినాథన్ కమిషన్ అందించిన నివేదిక ప్రకారం పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మస్లమణి, ప్రేమరత్నం, జిలానితో పాటు పలువురు పాల్గొన్నారు.

రైతు మహాసభలను విజయవంతం చేయండి



ఆత్మకూర్: అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలు మహబూబ్‌నగర్‌లో ఈ నెల 25, 26వ తేదీల్లో నిర్వహిస్తామని ఏఐయూకేఎస్ జిల్లాఅధ్యక్షుడు రాజన్న, జిల్లా కార్యదర్శి వెంకటయ్య తెలిపారు. శనివారం పట్టణంలో మహాసభలకు సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మహాసభలకు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టీయూసీఐ జిల్లాఉపాధ్యక్షుడు రాజు, నాయకులు కుర్మన్న, వెంకటన్న, మల్లేశ్, సల్వారెడ్డి, లింగన్న, నరసింహా తదితరులు పాల్గొన్నారు.

ప్రమాద భరితంగా ట్రాన్స్‌ఫార్మర్



ఆత్మకూర్: ట్రాన్స్‌ఫార్మర్లు ప్రమాదభరితంగా మారాయి. స్థానిక పాతకరెంట్ కార్యాలయం ఎదురుగా ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద మేక విద్యుదాఘాతానికి గురైంది. శనివారం మధ్యాహ్నం ట్రాన్స్‌ఫార్మర్‌వద్ద మేక విలవిలాడుతున్న విషయాన్ని గమనించిన స్థానికులు విద్యుత్ సరఫరాను నిలిపివేశారు. అనంతరం మేకను అక్కడినుంచి లాగడంతో ప్రాణాలతో బయటపడింది. పలుమార్లు ట్రాన్స్‌కో అధికారుల దృష్టికెళ్లినా స్పందించడం లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు

ఇంటర్‌విద్య కొనసాగించాలని విజ్ఞప్తి



ప్రిన్సిపల్‌తో మాట్లాడుతున్న ముంత మల్లయ్య యాదవ్

వీపనగండ్ల: కొత్తకోట పట్టణంలో వీపనగండ్ల పేరుతో కొనసాగుతున్న జూనియర్ కళాశాల విద్యను కొనసాగించాలని మండల రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు బీఆర్ఎస్ నాయకులు ముంతమల్లయ్య యాదవ్ ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి నాగరాజులు ప్రిన్సిపల్‌కు విజ్ఞప్తి చేశారు. ఎస్సీ గురుకుల పాఠశాల, కళాశాలను వసతులు లేదన్న కారణం చేత కొత్తకోట పట్టణానికి తరలించారని, అడ్మిషన్‌లు తీసుకున్న విద్యార్థులను ఈ సంవత్సరంలో కూడా అలాగే ఉండడంతో ఇతర ప్రాంతాలకు పంపించడం సరికాదన్నారు. ఈ సందర్భంగా బిల్డింగ్ ఓనర్‌తో మాట్లాడితే.. విద్యార్థులకు అవసరమైన వసతులను ఏర్పాటు చేస్తామన్నారు. కానీ అధికారులు స్పందించడం లేదన్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ యువనాయకులు ముంత శివయాదవ్, శేఖర్, బాలకృష్ణ, చంటి, మీసాల శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించాలి



వీపనగండ్లలో మాట్లాడుతున్న మండల కార్యదర్శి బాల్‌రెడ్డి

వీపనగండ్ల: 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పించడంలో బీజేపీ ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందని సీపీఎం మండల కార్యదర్శి బాల్‌రెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలో నిర్వహించిన మండలకమిటీ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. రాజ్యాంగ సవరణ ద్వారా బీసీ రిజర్వేషన్లకు చట్టబద్ధత కల్పించవచ్చని అలా చేయకుండా బీసీ పట్ల వ్యతిరేక భావజాలాన్ని ప్రదర్శిస్తున్న బీజేపీకి ప్రజలు తగిన గుణపాఠం నేర్పాలన్నారు. అసెంబ్లీలో ప్రభుత్వం తీర్మాణం చేసి గవర్నర్‌కు పంపినా గవర్నర్ దానికి ఆమోదం తెలపలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ రాబోయేరోజుల్లో ఉద్యమాలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో మండల కార్యదర్శి వర్గ సభ్యుడు మండ్ల కృష్ణయ్య, మహబూబ్‌పాష, రవిప్రసాద్, బాలగౌడ్, కృష్ణయ్య పాల్గొన్నారు.

వైభవంగా ఆంజనేయస్వామి పల్లకీసేవ



పల్లకీసేవలో పాల్గొన్న భక్తులు

ఖిల్లాఘనపురం: మండల కేంద్రంలోని బెస్తగేరిలో శనివారం ఆంజనేయస్వామి పల్లకి సేవ భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రావణమాసం నాల్గో శనివారం సందర్భంగా పల్లకిసేవ నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యుడు బెస్తగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల సింగిల్ విండో వైస్‌చైర్మన్ క్యామరాజు పాల్గొని స్వామివారికి పూజలు చేయడంతో పాటుగా పల్లకిని మోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ భక్తిభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు సింగోటం, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

కానాయపల్లిలో బిందె సేవ



కానాయపల్లి గ్రామంలో కళశాలకు పూజ చేస్తున్న గ్రామస్తులు

కొత్తకోట రూరల్: మండలంలోని కానాయపల్లి గ్రామంలో శ్రావణమాసం చివరి శనివారం సందర్భంగా గ్రామం సుఖసంతోషాలతో ఉండాలంటూ బిందెసేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు, పురుషులు, పిల్లలందరూ కలిసి కృష్ణానది నీరును కళశాలలో నింపుకొని ఊరేగింపుగా వెళ్లి జలాభిషేకం చేశారు. రామాంజనేయ, రాజేష్ అయ్యవారి ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. కార్యకమ్రంలో మాజీసర్పంచ్ రాజేశ్వరమ్మ, భీమన్ననాయుడు, కొత్తకిషోర్, శివనారాయణ, లక్ష్మీనారాయణ, గోకరయ్య తదితరులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజలు



పూజలు చేస్తున్న మహిళలు

వీపనగండ్ల: మండలంలోని సంగినేపల్లి గ్రామ సమీపంలో గుట్టల్లో వెలిసిన లక్ష్మీనర్సింహా స్వామి ఆలయంలో శ్రావణ చివరి శనివారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయంలో స్వయంభూగా వెలిశారని భక్తుల నమ్మకం. చివరి శ్రావణ శనివారం కావడంతో అధికసంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని పూజలు నిర్వహించడంతో నిర్వాహకులు అవసరమైన ఏర్పాట్లను చేశారు.

చేనేత అవార్డు గ్రహీతకు సన్మానం



రాములును సన్మానిస్తున్న ఎమ్మెల్యే జి.మధుసూదన్‌రెడ్డి

కొత్తకోట రూరల్: కొత్తకోట మున్సిపాలిటీలోని 13వ వార్డులో వీవర్స్‌కాలనీకి చెందిన చేనేత కార్మికుడు సారంగి రాములుకు కొండాలక్ష్మణ్ బాపూజీ జయంతి సందర్భంగా జాతీయ చేనేత అవార్డును రాష్ట్ర ప్రభుత్వం అందజేసింది. మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు చేతుల మీదుగా అవార్డును అందుకున్నారు. ఈ సందర్భంగా రాములును శనివారం దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూధన్‌రెడ్డి, స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి సన్మానించారు. అవార్డు రావడానికి రాష్ట్ర ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపి, అవార్డు రావడంలో విశేషంగా కృషి చేసిన ఎమ్మెల్యే అవార్డు గ్రహీత సారంగి రాములు, కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. స్థానిక కాంగ్రెస్ నాయకులు రాములు నివాసానికి వెళ్లి పూలమాల వేసి శాలువాలతో సన్మానించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పి.ప్రశాంత్, పి.కృష్ణారెడ్డి, ఎస్‌జె.బోయేజ్, వెంకట్‌నారాయణ, సాక బాలనారాయణ, శ్రీనివాస్‌రెడ్డి ఉన్నారు.

సీఎం సహాయనిధి చెక్కు అందజేత



చెక్కు అందజేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

పాన్‌గల్: మండలంలోని బండపల్లి గ్రామానికి చెందిన వెంకటపతినాయుడుకు మంజూరైన సీఎం సహాయనిధి చెక్కును శనివారం మాజీ ఎంపీపీ శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు వీర సాగర్ అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. వెంకటపతి అనారోగ్య రీత్యా ఆస్పత్రిలో చికిత్స చేయించుకున్నారు. సీఎం సహాయనిధికి దరఖాస్తు చేసుకోగా రూ.1.25 లక్షల చెక్కు మంజూరైందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ నవీన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే హర్షవర్ధన్‌రెడ్డి బాధిత కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వెంకటయ్యనాయుడు, చంద్రశేఖర్ నాయక్ పాల్గొన్నారు.

సీపీఐ మహాసభల వాల్‌పోస్టర్లు ఆవిష్కరణ



మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న సీపీఐ నాయకులు

పాన్‌గల్: ఈ నెల 20వ తేదీ నుంచి 22వ తేదీ వరకు మల్కాజిగిరి జిల్లా కుత్బుల్లాపూర్ మండలం గాజులరామారంలో నిర్వహించే సీపీఐ 4వ రాష్ట్ర మహాసభల వాల్ పోస్టర్లను శనివారం మండల కేంద్రంలోని అంబేడ్కర్ చౌరస్తాలో పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు శ్రీరామ్, కళావతమ్మ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. భారత రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాద రాజకీయాలను ప్రేరేపిస్తుందన్నారు. రైతులకు గిట్టుబాట ధర కోసం, కార్మికులు కనీస వేతనాల కోసం, నిరుద్యోగులు ఉద్యోగ, ఉపాధి అవకాశాల కోసం తపిస్తున్నా బీజేపీ ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు అమలు చేశాకనే స్థానిక ఎన్నికలను నిర్వహించాలన్నారు. రాష్ట్ర మహాసభల్లో ప్రజా సమస్యలను చర్చించి పోరాటాలకు కార్యాచరణ రూపొందిస్తారన్నారు. మహాసభలకు జిల్లా నుంచి పెద్ద సంఖ్యలో నాయకులు, ప్రతినిధులు పాల్గొని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు రమేష్, కాకంకా శన్న, కుర్వ హన్మంతు, చిన్నకుర్మయ్య, రాముడు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



సమావేశంలో మాట్లాడుతున్న శ్రీనివాసులు

వనపర్తిటౌన్: ఎన్నికల ముందు సీఎం రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీలను వీహెచ్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు మకాం శ్రీనివాసులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం జిల్లా కేంద్రంలోని పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు.. సెప్టెంబర్ 9వ తేదీన హైదరాబాద్‌లో నిర్వహించే దివ్యాంగుల చేయూత పెన్షన్‌దారుల మహాగర్జనకు అధికసంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకుడు మందకృష్ణ మాదిగ హాజరుకానున్నట్లు తెలిపారు. దివ్యాంగుల పెన్షన్ రూ.6000కు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ.4000 పెంచాలని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా బాలాపూర్‌లో అనుబంధ సంఘాల రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఈనెల 17వ తేదీన ఉండనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కొమ్ము చెన్నకేశవులు, రాష్ట్ర నాయకులు గంధం గట్టయ్య, లక్ష్మయ్య, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ కృష్ణయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు పి.శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షుడు కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి శేఖర్, మహిళావిభాగం జిల్లా అధ్యక్షురాలు కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతు చేపట్టరూ



రోడ్డుపై నిరసన తెలుపుతున్న సీపీఎం నాయకులు

వనపర్తి రూరల్: రహదారి మరమ్మతులు చేపట్టాలని సీపీఎం నాయకులు నిరసన తెలిపారు. శనివారం పార్టీ పట్టణ కార్యదర్శి పరమేశ్వరాచారి ఆధ్వర్యంలో జిల్లా నాయకులతో కలిసి జిల్లా కేంద్రంలోని మారెమ్మకుంట కాలనీలో రోడ్డుకు మరమ్మతులు చేయాలని రోడ్డుపై నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు పాల్గొని మాట్లాడారు. దళితవాడకు వెళ్లే దారిలో మారెమ్మకుంట దగ్గర రోడ్డు గుంతలు ఏర్పడి ప్రమాదకరంగా మారింది. ప్రధాన రహదారికి ఐదు ఫీట్ల లోతున ఉందని టర్నింగ్‌పాయింట్ కావడం వల్ల ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఆ రోడ్డులో ఉన్న షాపులను తొలగించి, చేపల దుకాణాలను వేరే చోటుకు మార్చి మరమ్మతులు చేయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కురుమయ్య, గంధంగట్టయ్య, మదన్, బాలస్వామి, బీసన్న, రమేశ్, రాబర్ట్, బాలరాజు తదితరులు పాల్గొన్నారు.



ఆత్మకూర్‌లో భజనలు చేస్తున్న యాదవులు



పాన్‌గల్‌లో కృష్ణుడి వేషధారణలో చిన్నారులు



శ్రీరంగాపురంలో శ్రీకృష్ణుడి శోభాయాత్ర



వీపనగండ్లలోని అంగన్‌వాడీలో..



పెబ్బేరులో కృష్ణుడి వేషధారణలో చిన్నారులు

ముకుందా.. మురారి

భక్తిశ్రద్ధలతో శ్రీకృష్ణాష్టమి



ఖిల్లాఘనపురంలో ఉట్లు కొడుతున్న యాదవులు



మదనాపురంల్లో శ్రీకృష్ణుడి వేషధారణ

ఆత్మకూర్: మండలంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఘనంగా నిర్వహించారు. వెంకటేశ్వరస్వామి ఆలయం నుంచి ఊరేగింపు నిర్వహించారు. అనంతరం చెన్నకేశవస్వామి ఆలయంవద్ద ఉట్టి కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ రహ్మతుల్లా, మాజీ ఎంపీపీ శ్రీధర్‌గౌడ్, మాజీ చైర్‌పర్సన్ గాయత్రి పాల్గొన్నారు. ఎస్ఐ నరేందర్ బందోబస్తును ఏర్పాటు చేశారు.

పాన్‌గల్: మండలకేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో శ్రీకృష్ణ జన్మాష్టమి శనివారం ఘనంగా నిర్వహించారు. ఆలయం సమీపంలో ఉట్లు కొట్టె కార్యక్రమం నిర్వహించారు.

వైభవంగా శోభయాత్ర

వనపర్తి రూరల్: కృష్ణాష్టమి సందర్భంగా శ్రీరంగాపురంలో యాదవసంఘం ఆధ్వర్యంలో శోభాయాత్ర నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులు కోలాటాలు, మహిళలు బొడ్డెమ్మల ఆటపాటలతో నిర్వహించారు.ఈ కార్యక్రమంలో నక్కబాస్కర్, సతీష్,యాదవ్ పాల్గొన్నారు.

మదనాపురం: మండలకేంద్రంలోని శ్రీ ఆంజనేయస్వామి ఆలయ సమీపంలో శ్రీకృష్ణ జన్మాష్టమి ఉట్లు కొట్టే కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెసిడెంట్ కరుణాకర్‌యాదవ్, చైర్మన్ రంజిత్ కుమార్, శశియాదవ్ పాల్గొన్నారు.

వీపనగండ్ల: శ్రీకృష్ణ జన్మాష్టమి మండలకేంద్రంలో ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని నిర్వహించారు.

వనపర్తి రూరల్: కృష్ణాష్టమి శ్రీరంగాపురంలో అంగన్వాడీ3లో టీచరు మంజులరాణి ఆధ్వర్యంలో చిన్నారులకు కృష్ణుని, గోపికల వేషధారణతో ఆకట్టుకున్నాయి.

ఖిల్లాఘనపురం: మండలంలోని కృష్ణాష్టమి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమం నిర్వహించారు.

అమరచింత: మండలకేంద్రంలో శ్రీకృష్ణామి ఘనంగా నిర్వహించారు. ఆంజనేయ ఆలయం ఎదుట ఉట్లు కొట్టారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ విష్ణు, జింక.రవియాదవ్ పాల్గొన్నారు.



మదనాపురంలో ఉట్లు కొడుతున్న భక్తులు